USHA SRI PRODUCTIONS
ఉషశ్రీ ప్రొడక్షన్స్
MOTION PICTURE PRODUCTIONS
MADRAS
ఉషశ్రీ ప్రొడక్షన్స్
పసిడి మనసులు

నటీనటులు

శోభన్‌బాబు, చంద్రమోహన్, రామ్మోహన్, పెరుమాళ్లు, రాజబాబు, ఏడిద నాగేశ్వరరావు, కె. వి. చలం, అర్జాజనార్ధనరావు, త్రినాధరావు, బొడ్డపాటి, రామారావు, కె. కె. శర్మ అప్పారావు, సత్తిబాబు, రంగారావు, శ్రీరాజ్, ఏచూరి, కృష్ణమూర్తి, విశ్వనాధం, పార్ధసారధి, కె. అప్పారావు.

ఊర్వశి శారద, విజయలలిత, మీనాకుమారి, మాలతి, పుష్పకుమారి, పద్మాంజలి, నవీనలక్ష్మి జానకి. విజయరాధిక, జయవిజయ, కనకదుర్గ, నాగమణి.

గెస్ట్: శ్రీ గుమ్మడి

కథాసంగ్రహము

పరువు ప్రతిష్ఠల కోసం ప్రాకులాడే మధ్యతరగతి రామయ్యకు, తన భార్య జానకమ్మ, జులాయిగా తిరిగే పెద్ద కొడుకు శేఖర్ బి. ఏ. మొదటి తరగతిలో పాసయి ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న రెండవ కొడుకు శ్రీధర్, పెండ్లికి ఎదిగి, యింట్లో కూర్చున్న కూతురు శాంత.... యివి ఆయనకున్న ఆస్తి.

శేఖర్ జులాయిగా తిరుగుతున్నప్పటికి, తన చెల్లెలు శాంతంటే వల్లమాలిన ఆపేక్ష. తద్వారా తండ్రి భావాలకు వ్యతిరేకంగా శాంత పెండ్లి జరిపించి, తండ్రి కోపానికి గురౌతాడు శేఖర్.

అందరి ఆడపిల్లలను ఏడ్పించినట్లుగానే, క్రొత్తగా ఆ వూరొచ్చిన పంతులమ్మ "కమల"ను కూడా ఏడ్పించబోతాడు శేఖర్. ఆమె అతన్ని అవమానిస్తుంది. కాని ఆ పరిచయమే వారిద్దరి ప్రేమాయణానికి నాంది అవుతుంది.

తనను ప్రాణప్రదంగా చూసుకుంటున్న అన్నయ్య రామారావునుసైతం కాదని, శేఖర్ని పెండ్లాడుతుంది కమల. ఉరకలువేసే భర్త పరువానికి సంకెళ్ళు వేసి, అవమానాలను సహిస్తూ, భర్తలో మార్పుతెస్తుంది. మానవత్వానికున్న విలువలను గుర్తు చేస్తూ, తన భర్తతో తిరుగుతున్న రాజు, గిరి, శేషులను కూడా మంచి మనుషులుగా మారుస్తుంది.

మెకానిజంలో ఆసక్తివున్న శేఖర్, కమల ప్రోత్సాహంతో, మెకానిజాన్ని బాగా చదివి, మాధవీ ఆటోమొబైల్స్‌లో ఉద్యోగాన్ని సంపాదిస్తాడు. మాధవీ ఆటోమొబైల్స్ ప్రొప్రయిటర్ కూతురు, మాధవి, శేఖర్ని

గాఢంగా ప్రేమిస్తుంది. తన పుట్టినరోజు సందర్భంగా, శేఖర్ని పిలవడానికి వచ్చిన మాధవితో, కమలను గురించి అబద్ధం చెప్తాడు శేఖర్. అది విన్న కమల బాధపడుతుంది.

కష్టించి సాధించిన పర్మనెంటు బ్యాటరీ పథకాన్ని కూడా శేఖర్ మాధవి జన్మదిన కానుకగా సమర్పిస్తాడు. శేఖర్, మాధవిలు ప్రేమించు కుంటున్నారన్న సత్యాన్ని కళ్ళారచూస్తుంది కమల. ఆమె హృదయం పగిలి పోతుంది.

అటు గారాబంగా పెంచిన అన్నయ్య అనురాగానికి, యిటు తను మనసారా ప్రేమించి, పెండ్లి చేసుకున్న భర్త ప్రేమకు దూరమైన కమల, అవమానంతో, ఆత్మహత్యకు పాల్పడుతుంది.

రౌడీగా తిరిగే శేఖర్ని పెండ్లాడి, అతనిని మనిషిగా మార్చిన కమలకు, భర్త కడసారిచూపైనా దక్కుతుందా? మాధవి, శేఖర్ల ప్రణయం ఎలా పరిణమిస్తుంది? మొదలుగాగల ప్రశ్నలకు సమాధానాలు మా వెండి తెరపై చూచి ఆనందించండి.

పాట నెం. 1

రచన : ఉషశ్రీ పాడినవారు : ఘంటసాల, & కోరస్

శేఖర్ : జీవితమే – ఓపూబాట
ఆడుకో సయ్యాట
మగువసరసన మధువుబిగువున
తనివిని నీవొందుమా ॥జీవితమే॥

అందుకో అందలం
పొందుమానందము
మగువతో మురియుచు
మధువులో కైపులో – ఆ – హ – హ
ఆడే పాడే వయసూ,
సొగసు తరింపజేయాలని

కోరస్ : మగువ సరసన
మధువు బిగువున
తనివిని నీవొందుమా ॥జీవితమే॥

శేఖర్ : స్త్రీలేగా అన్నిటికీ ముందడుగూ
ఆలనలోనా పాలనలోనా
పేరుమోసారు
చూపులతో చేపట్టి
చేష్టలతో చెరపట్టి
వలపులతో మురిపించి
వలలోనే వేస్తారు
ప్రేమపాఠం నేర్పుతావా !
వరించి తరించుతా ॥జీవితమే॥

పాట నెం. 2

రచన : ఉషశ్రీ   పాడినవారు : యల్. ఆర్. ఈశ్వరి

మాధవి : వద్దంటే ఎల్లాను మంగళగిరికి
అమ్మ వద్దంటేఎల్లాను మంగళగిరికి ॥వద్దంటే॥
సింతపూల రైకతొడిగి
సింగారం సీరగట్టి
సిగనిండా పూలుపెట్టి
చిత్రమైన తిరునాళనీ ॥వద్దంటే॥

సుక్కలాటి నన్నుజూచి
అక్కడ ఓ పోరగాడు
కన్నుగీటి కొంగులాగే – అయ్యో!
కుచ్చిళ్ళే కాలగరిచే ॥వద్దంటే॥
వంటరిగా నేనెత్తే
వంతలపాలౌతానని
అమ్మ నాకు బోధసేయ
సమ్మతింపలేకపోతి ॥వద్దంటే॥

సింతపూల రైకచిరిగె
సిగపూలు సగమాయె
కట్టుకున్న కొత్తకోక
మట్టికొట్టుకొని పోయె ॥వద్దంటే॥

పాట నెం. 3

రచన : ఉషశ్రీ పాడినవారు : పి. సుశీల

కమల : నిన్నే వలచితినోయీ
కన్నుల్లో దాచితినోయీ
వెన్నెల్లో వేచితినోయీ
నీకై - అభిసారికనై - ఓ ప్రియా
॥నిన్నే వలచితినోయీ॥

మదిలో కోయిలపాడా
మమతల ఊయలలూగా

ఈ రేయి నీకోసం
వేచితి అభిసారికనై - ఓ ప్రియా
వెన్నెల కురిసెవేళ
మల్లెలు పూచెవేళ
విరిసే నిండు వెన్నెల్లో
వేచితి అభిసారికనై
ఓ ప్రియా........ ॥నిన్నే వలచితినోయీ॥

పాట నెం. 4

రచన : ఉషశ్రీ　　　　పాడినవారు : ఘంటసాల

శేఖర్ : చిన్నారి నీ చిఱునవ్వు
విరిసిన మల్లెపువ్వు
పొన్నారి నీ అందం
పూచిన పూదెందం
హాయలుగొలిపే వయసు
వలపులుచిలికే సొగసు
అందాల కాంతులీను
నీ మధుహాసం　　॥చిన్నారి నీ చిఱునవ్వు॥

వలపుల తోటలోనా
విహరించు నెఱజాణా
అంతులేని ఆనందం
మీటెను హృదయవీణ
　　॥చిన్నారి నీ చిఱునవ్వు॥

తోడుగా నీవుంటే
నీడగా నేనుంటే
వేడి వేడి వలపు
తీయనై సలుపు
అలలా పొంగే వయసూ
శిలలా చెరగని సొగసూ
ఆశతో చూచిన మనసూ
ఆగదులే - నాకు తెలుసు
　　॥చిన్నారి నీ చిఱునవ్వు॥

పాట నెం. 5

రచన : ఆరుద్ర   పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం,
యల్. ఆర్. ఈశ్వరి

శేఖర్ : ల ల లా !
అందుకో కలకల కిలకిల
జిలిబిలి నగవుల నూరేళ్లు
ఉండిపో తలచిన వలచిన
తరగని సుఖముల వెయ్యేళ్ళు

మాధవి : ఆనంద శిఖరంమీద విహరించినాను
అనురాగభవనంలోనా నివసించుతాను

శేఖర్ : ఊహలో ఊరే ఉవ్విళ్ళు
స్నేహమే తొణికే పరవళ్ళు
కనుల మిలమిల
మనసు కువకువ

మాధవి : పసిడిగల కోరికా
మిసిమిగల కానుకా
ఊగెను నామదీ - డోలికా॥అందుకో కలకల॥

*   *   *

మాధవి : పండాలి చూపుల్లోనే నూరేళ్ళపంట
నిండాలి గుండెలనిండా స్వప్నాల తేట

శేఖర్ : నీకు జత ఎవరోవస్తాడు
నిండుమది నీకే యిస్తాడు
మరులుకొను ఎద
మధురమగు కథ

మాధవి : వేణువై ఊదునో
వీణగా మీటునో
గానమై, లీనమై మ్రోగునో
॥అందుకో కలకల॥

పాట నెం. 6

రచన : ఉషఃశ్రీ పాడినవారు : సుశీల

కమల : ఇదేలా — ఓయినెలరాజా!
కనులలోన — కరగుబాధా....
కాంచలేవా ? ॥ఇదేలా॥
మన్నులోని మాణికాన్ని
మమతనింపి — మలచుకొంటి
చివరికది వేరొకరి సిగలో
కాంతినింపగ — కాంచగలనా ?

కనులలోన కరగుబాధ
కాంచలేవా! ॥ఇదేలా॥
ఆశలే అణగారిపోయే
లోకమంతా — చీకటాయే
చితికిపోయిన జీవితాన
చివరిదాకా చింతలేనా
కనులలోన కరగుబాధ
కాంచలేవా ? ॥ఇదేలా॥

స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ-4.

0-10 పైసలు

సాంకేతిక వర్గం

కథ: చిత్రానుకరణ : పి. చిన్నపరెడ్డి M. sc.
మాటలు - పాటలు : ఆరుద్ర. ఉషశ్రీ
కళ : వి సూరన్న బి. ఏ.
సంగీతం : అశ్వద్ధామ
నృత్యాలు : కె. యస్ రెడ్డి. రాజు. భాస్కర్.
కూర్పు : వి. అంకిరెడ్డి
స్టూడియో : వీనస్
ఛాయ : కన్నప్ప
ప్రెస్ పబ్లిసిటీ : కల్పనా ఎంటర్ ప్రైజెస్
పబ్లిసిటీ డిజైన్స్ : కళాకార్
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: పి. వి త్రినాధరావు
ప్రొడక్షన్ మేనేజర్స్ : జి గన్నెయ్య- నరసింహారావు.
దుస్తులు : బి బాలకృష్ణ
స్టిల్స్ : శ్యామ్‌కుమార్
మేకప్ : వై. నారాయణరావు. అప్పారావు,
లక్ష్మీనారాయణ యన్.నారాయణ,కృష్ణ
ఆపరేటివ్ కెమేరా : గణేష్‌పాండ్యన్
సహాయకులు : యన్. ఆర్. కె. మూర్తి,
విజయకుమార్.
సెట్స్ : గోవిందస్వామి దర్శన్
ఎలక్ట్రిషియన్స్ : యన్. మాణిక్యం. తంగవేలు.
ఫ్లోర్ యిన్‌చార్జి : వై. వెంకటేశ్వరరావు
ప్రోగ్రామ్స్ : భాషా. లక్ష్మీనారాయణ.

సహాయకులు

సంగీతం : బ్రహ్మానందం
కూర్పు : శీను రాజానందరెడ్డి.
దుస్తులు : ఆశీర్వాదం. సూరి
మేకప్ : రాజు, వై. గోపాల్. వెంకటేశ్వర్.
మోహన్. బి. గోవిందరాజులు.
సౌండ్ : తంబి. బాలకృష్ణ, భాస్కర్.
ప్రొడక్షన్ : లక్ష్మణ్ కన్నయ, జి. గోవింద్
రికార్డిస్ : ఎ. మోహన్
రికార్డింగ్ &
రీరికార్డింగ్ : ఎస్. రామనాథన్ (గోల్డెన్)
లేబరెటరీ : విజయ
ప్రాసెసింగ్ : యస్.పి రంగనాథన్(విజయా లేబరేటరీ)
స్టంట్స్ : పరుశురామ్
నేపథ్యగానం : ఘంటసాల, ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం,
పి. సుశీల. ఎల్. ఆర్. ఈశ్వరి
సహకార దర్శకుడు : జి కేశవరావు.
సహాయ దర్శకులు : ఎ. మోహన్‌గాంధి, ఎస్. ఎస్. రవి
చంద్ర.
నిర్మాత : పి. చిన్నపరెడ్డి. ఎమ్. ఎస్. సి.
దర్శకత్వం : పి. సుబ్రహ్మణ్యం

సోల్ డిస్ట్రిబ్యూటర్స్.
అనిల్ ప్రభాస్ ఎంటర్ ప్రైసెస్. నవయుగ రిలీజ్.

